# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం, తెలంగాణ
06 ఆగస్టు 2025



## తెలంగాణ యూనివర్సిటీలో హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలి




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 5 (నినాదం) :** తెలంగాణ విశ్వవిద్యాలయంలో హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలని యూనివర్సిటీ పి డి ఎస్ యూ నాయకుడు కే.గౌతం రాజ్ డిమాండ్ చేశారు. పి డి ఎస్ యూ తెలంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ హాస్టల్స్ లో చాలామంది విద్యార్థులకు దోమలు కుట్టడంతో ఎర్రటి దద్దుర్లు మరియు ఎలర్జీ వస్తున్నాయని,దోమల బెడదను అరికట్టడానికి కిటికీలకు దోమతెరలు ఏర్పాటు చేయాలని, రెండు రోజులకు ఒకసారి స్ప్రే చేయాలని ,హాస్టల్స్ చుట్టూ చెత్త పేరుకుపోవడం వలన అపరిశుభ్రంగా ఉందని వెంటనే క్లీన్ చేపియాలని,హాస్టల్ చుట్టూ మురుగునీటి పైపులు మూసుకోపోయాయని మురుగునీరు లీకేజీ అయ్యి దుర్వాసన వస్తుందని వెంటనే మరమ్మతులు చేయాలని అన్నారు. అదేవిధంగా సెక్యూరిటీ గాడ్స్ కి టార్చ్ లైట్ లు లేకపోవడం వలన తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించలేకపోతున్నారని కావున సమర్థవంతమైన ఫోకస్ వచ్చే టార్చ్ లైట్లను అందించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించని యెడల ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెయూ పి డి ఎస్ యూ నాయకులు హుస్సేన్, ఆకాష్,భూమేష్,విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లే కలెక్షన్ కింగ్‌లు


### జిల్లా కేంద్రంలో పోలీస్ ఠాణాలలో డ్రైవర్ల దే హవా

### అసాంఘిక కార్యక్రమాల నిర్వాహకులతో మిలాఖత్

### ముందస్తు సమాచారం లీక్‌లలో సూత్రదారులు

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 5 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ ఠాణాలలో ఎస్ హెచ్ వోలల డ్రైవర్లదే హవా నడుస్తోంది. ఎస్ హెచ్ వోలు ఎస్సైలు, సిఐలు వస్తుంటారు , పోతుంటారు కానీ తాము లోకలే అన్న చందంగా వ్యవహార శైలి నడుస్తోంది. సిఐలు, ఎస్సైలకు డ్రైవర్లుగా ఒకప్పుడు ఏఆర్ (ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్) పోలీసులు ఉండేవారు. తర్వాత సివిల్ కానిస్టేబుళ్ళు పని చేశారు. ప్రస్తుతం వారి స్థానంలో హోంగార్డులు పని చేస్తున్నారు. హోంగార్డులు కాకుండా కొందరు ఔట్ సోర్సింగ్ పద్ధతిని పని చేస్తున్నారు. వీరి నియామకం ఎప్పుడు, ఏ ప్రాతిపదికన జరిగిందన్నది స్పష్టంగా తెలియడం లేదు. అయితే ఎస్ హెచ్ వోలు పోలీస్ స్టేషన్ ల వ్యవహారం అంతా వారి గుప్పిట్లోనే కొనసాగుతుంది. కొందరు హోంగార్డులు మూడు పోలీస్ స్టేషన్లు మారినా వారే కొనసాగుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. హోంగార్డులు, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని జిల్లాను మార్చినా ఉదంతాలు ఉన్నప్పటికీ డ్రైవర్లుగా పని చేస్తున్న వారిని మార్చిన దాఖలాలు లేవు. దానితో డ్రైవర్లు ఎస్ హెచ్ వోలు, సిఐలు తామేఅన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. పోలీస్ స్టేషన్ లలో సిఐలు, ఎస్సైల తరపున వసూళ్ళ కార్యక్రమానికి వారే ఆధ్యులుగా పని చేస్తున్నారు. సార్ చాంబర్ లోకి ఎవరు వస్తున్నారు, ఎవరు వెళ్లాలనేది వారి దయాదాక్షిణ్యాలమీదనే ఆధారపడి నడుస్తోంది. ప్రధానంగా నగరంలోని డ్రైవర్లలందరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడం గమనార్హం. నగరంలో శాంతిభద్రతల పర్యవేక్షణకు పోలీసు శాఖ ఓ వైపు నిఖచ్చిగా వ్యవహరిస్తుంటే డ్రైవర్లు మాత్రం తమ సామాజిక వర్గానికే సంబంధించిన వారికి పోలీస్ స్టేషన్ లలో ఏమేమి జరుగుతుందన్న సమాచారన్నలీక్ చేస్తున్నారు. అదే కాకుండా నగరంలో గంజాయి విక్రయదారులు మొదలుకుని మట్కా, పేకాట నిర్వాహకుల నుంచి ప్రతి నెల మామూళ్ళని డ్రైవర్లే వసూల్ చేస్తున్నారనేది స్పష్టంగా ఉంది. ఇటీవల పోలీసు బాస్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న కానిస్టేబుల్ తో పాటు హోంగార్డును హెడ్ క్వార్టర్ కు అటాచ్ చేశారు. అందుకు కారణం వారి ద్వారానే వసూళ్ళ కార్యక్రమం జరుగుతుందని విచారణలో తేలింది. నగరంలోని 5వ టౌన్, 6వ టౌన్ పోలీస్ స్టేషన్ లలో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన డ్రైవర్ గా పని చేసిన వ్యక్తి మరో పోలీస్ స్టేషన్‌లో ప్రస్తుతం పని చేయడంలో వసూళ్ళకు పేటెంట్ అనే చర్చ జరుగుతుంది. సదరు డ్రైవర్ గతంలో పేకట ఆడుతూ రెండుసార్లు పట్టుబడడం విశేషం. అయినా అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎందుకంటే డజన్‌కు పైగా ఎస్సైలను చూశానని, తనకు తెలియని ప్రాంతం లేదని, వ్యక్తులు లేరని ధీమాతో బహిరంగంగా వసూళ్ళకు తెగబడుతున్నారనేది పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందే చెబుతున్నారు. గతంలో నగర నడిబొడ్డున పోలీస్ స్టేషన్ లో పని చేసిన కానిస్టేబుల్ డ్రైవర్ గానే పని చేస్తూనే స్టేషన్ వ్యవహారాలను అంతా తానై చూసుకున్నాడు. గతంలో గంజాయి కేసులో సస్పెండ్ అయినా ఏరికోరి పోలీస్ స్టేషన్ కీలక బాధ్యతలు అప్పగించగా అక్కడ కూడా వివాదానికి కారణమై స్థానచలనం కలిగించారంటే జిల్లా కేంద్రంలో పోలీసు స్టేషన్ ల డ్రైవర్ల వ్యవహార శైలి చెప్పకనే చెబుతుంది. ఇటీవల నగరంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు ఐదు సంవత్సరాలుగా సాగుతున్న వ్యభిచార నెట్ వర్క్ ను గుట్టురట్టు చేసిన విషయం తెల్సిందే. అక్కడ కూడా డ్రైవరే నిర్వాహకులతో మిలాఖత్ కావడంతో స్థానిక పోలీసులు రైడ్ చేయకపోవడానికి కారణమన్న ఆరోపణలున్నాయి.

## ఢీల్లికి చెరుకున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కాంగ్రెస్ నాయకులు



**వైరా ఆగస్టు 5 (నినాదం):** తెలంగాణ లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు పార్లమెంట్ లో వాయిదా తీర్మానం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద జరుగనున్న మహా ధర్నా కార్యక్రమంలో భాగంగా ఢీల్లి విమానాశ్రయానికి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,రాష్ట్ర గిద్దంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ చెరుకున్నారు.వారితో పాటు ఖమ్మం జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,గజ్జెల వెంకన్న,మడుపల్లి భాస్కర్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,వనం బాబు,గజ్జి సూర్యనారాయణ,ఏనుకూరు మండలం బిసి సెల్ నాయకులు మొగిలి నాగరాజు, ఎస్.కె పాషా తదితరులు ఢీల్లి చేరుకున్నారు.

## కట్టుకాల్వకు మరమ్మతులేవి?

### మధుసూధన్ యాదవ్ మాజీ కౌన్సిలర్



**కొడంగల్ ఆగస్టు 05 (నినాదం):** కొడంగల్ పెద్ద చెరువు లోకి నీరు వెళ్ళే కట్టుకాల్వ మరమ్మత్తు కు అధికారులు చర్య తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ ఆర్.మధుసూధన్ యాదవ్ అన్నారు.మంగళవారం రైతుల తో కలిసి కట్టుకాల్వను సందర్శించారు. కొడంగల్ శివారులో ఉన్న కట్టుకాల్వ పైనుండి బైపాస్ రోడ్డు వేయడంతో ఉడిమేశ్వరం, ఎర్రన్ పల్లి, గ్రామాల శివారు నుంచి వచ్చే వరదనీరు పెద్ద చెరువు కు వెళ్ళడం లేదని ఆయన ఆరోపించారు. కాల్వ మరమ్మతులు చేయకపోతే ఆయకట్టు కింద ఉన్న 600 ఎకరాల రైతులకు నష్టం జరుగుతుందని, అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతులు బండి గోపాల్,పాశం వెంకటయ్య, బాలయ్య, శివ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పూడిక పనుల్లో భారీ అవినీతి

### సింగరేణి నిధులను మింగిన బకాసురులు

### తూతూ మంత్రంగా పూడికతీత పనులు

### నిధులపై విజిలెన్స్ విచారణ చేపట్టాలి

### అక్షరం మహిళాసంఘం డిమాండ్





**మణుగూరు ఆగస్టు 5 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో పట్టణాన్ని అనుసంధానం చేస్తూ ప్రవహించే కోడిపుంజులు వాగు, మట్టి వాగు, కట్టు వాగు కూడికతీత పనుల్లోభారీ అవినీతి జరిగిందని రేణుక చౌదరి అక్షర మహిళ సంఘం సభ్యులు ఆరోపిస్తున్నారు. మంగళవారం మణుగూరులో అక్షర మహిళ సంఘం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. వర్షాకాలం సీజన్లో మణుగూరు కి ప్రమాద భరితంగా మారిన కోడిపుంజులు వాగు ,కట్టు వాగు ,మట్ల వాగు వరద ఉధృతికి పట్టణం మొత్తం జలదిగ్గబంధంలో ప్రతి ఏడాది మునిగిపోతూ ఉంటుంది. గడచిన ఏడాది కాలంలో ఈ మూడు వాగులు పొంగిపొర్లి మణుగూరులో సుందరయ్య నగర్ శ్రీనగర్ శేషగిరి నగరం శివలింగాపురం బాపన గూడెం దగ్గర గ్రామాల్లో భారీ నష్టం జరగగా ప్రాణ నష్టం కూడా జరిగినట్టు వారు పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వము సింగరేణి యాజమాన్యం ద్వారా ఈ మూడు వాగుల్లో పూడికతీత పనులకు గాను కోటి 13 లక్షల రూపాయలు నిధులను కేటాయించడం జరిగింది. ఇందులో కోడిపుంజులు వాగుకు54.70 లక్షల రూపాయలు అలాగే కట్టుబాగుకు మట్టి వాగుకి కలిపి83.25 లక్షల రూపాయలను కేటాయించినట్లు వారు పేర్కొన్నారు. కానీ మణుగూరు మున్సిపాలిటీ సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు ఆధ్వర్యంలో ఈ పనులు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ వాగులు పూడికతీత పనుల్లో తూతూ మంత్రంగా పనులు నిర్వహించి ఎక్కడ చెత్తాచెదారాన్ని ఎక్కడికక్కడే వదిలివేసి పనులు పనులు ముగించినట్లు వారు ఆరోపించారు.ఇరిగేషన్ శాఖ మున్సిపాలిటీ అధికారులు సగభాగం కూడా పనులు నిర్వహించకుండానే నిధులను నిధులనుమింగేసినట్లు వారు ఆరోపించారు. ముందుగా కోడిపుంజుల వాగు పూడిక తీత పనులను రైల్వే గేటు కూనవరం నుంచి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు తీయాల్సి ఉండగా తూతూ మంత్రంగా ఎక్కడ పనులను అక్కడే వదిలివేసిచేతులు దులుపుకున్నట్లు వారు ఆరోపించారు. అలాగే కట్టు వాగు మెట్ల వాగు పూడికతీత పనులు చెరువు సింగారం నుంచి జీవిఎం ఆఫీస్ గాంధీనగర్ అనుసంధానం చేస్తూ బండారుగూడెం గ్రామాన్ని అనుసంధానం చేస్తూప్రవహించే ఈ వాగుల్లో పూడిక తీత పనులను ఎక్కడికి అక్కడే వదిలేసి తూతూ మంత్రంగా పనులు నిర్వహించడం జరిగిందని వారి ఆరోపించారు. ఇంత పెద్ద ఎత్తులో అధికారులు నిలువు దోపిడీ చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే పెదవి ఇప్పుడంలేదని వారు ఆరోపించారు. ఇప్పటికే కోడిపుంజులు వాగు పొంగి పొరడంతో పూడిక ను తీయకపోవడం తో గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద కోడిపుంజుల వాగు గరివోడ్డు కోతకు గురై కొన్ని ఇండ్లు వరదలో మునిగే ప్రమాదం లో ఉన్నాయని వారి ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు చేసిన నిర్లక్ష్యం కారణంగా గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియాప్రాంత లో వాగు గరీ ఒడ్డుకోత గురై ఒక ఇంటి యజమాని వరదలు లో కొట్టుకొని మృతి చెందడం జరిగిందని వారుఆందోళన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా మున్సిపల్ శాఖ అధికారులు ఇరిగేషన్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. జరిగిన సంఘటనపై కాసులు కొరకు కక్కుర్తి పడ్డ కాంట్రాక్టు కు కొమ్ముకాస్తూ అధికారులు వ్యవహరించడంపై పలు అనుమానాలు తావిస్తుందన్నారు. అవినీతి పనులు నిర్వహించిన కాంట్రాక్టు నిర్వాహకము వలన భవిష్యత్తులో మణుగూరు పట్టణానికి ప్రమాదం ముంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్కు రాష్ట్ర ముఖ్యమంత్రి కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని. అలాగే జరిగిన అవినీతి అక్రమాలపై విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అక్షర మహిళా సంఘ సభ్యులు పూనెం సరోజ, సీనియర్ నాయకురాలు షబానా, రెడ్డబోయిన రేణుక శ్యామల. సౌజన్య రేణుక రమణ సుజాత శైలజ పార్వతి వసంత తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్రూమ్ ఇళ్లు అందించడమే లక్ష్యంగా కార్యాచరణ

### • డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు05(నినాదం):** ఖమ్మం జిల్లాలో పెండింగ్ ఉన్న 1132 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై సంబంధిత అధికారులతో మంగళవారం చర్చించి పలు సూచనలు చేశారు. ఖమ్మం జిల్లాలో 7229 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా 6107 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయ్యాయని, 655 ఇండ్లు పురోగతిలో ఉన్నాయని, 467 ఇండ్ల నిర్మాణం ప్రారంభించలేదని అధికారులు కలెక్టర్ కు నివేదిక అందించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రారంభం కాని 467 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మినహాయిస్తే ఖమ్మం జిల్లాలో 6762 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉంటాయని, వీటిలో 5630 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటికే పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేశామని, మిగిలిన 1132 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు పంపిణీ చేయడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 260 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్దిదారులకు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, 217 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయి మౌలిక వసతుల కల్పన పెండింగ్ ఉన్నాయని, 655 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వివిధ దశలలో ఉన్నాయని అన్నారు.రెవెన్యూ శాఖ పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. 217 ఇండ్ల వద్ద పెండింగ్ ఉన్న ఇన్ ఫ్రా పనులు యుద్ధ ప్రాతిపదికన ఆగస్టు నెలాఖరు వరకు పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు ర్యాండమైజేషన్ పద్ధతిలో కేటాయింపు జరగాలని అన్నారు. జిల్లాలో వివిధ దశల్లో ఉన్న 655 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇండిపెండెంట్ గా ఉన్న 383 ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల నమూనాలో లబ్ధిదారులే నిర్మించుకునేలా చూడాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రస్తుత స్థితిగతుల ఆధారంగా లబ్దిదారుడికి ప్రభుత్వ సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జి1, జి2 మోడల్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు ప్రత్యేకంగా ప్రభుత్వం మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్, ఎన్.పి.డి.సి.ఎల్., పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఈలో డాక్టర్ సుధారాణికి పీహెచ్‌డీ



**జిన్నారం, ఆగస్టు 5 (నినాదం):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) విభాగం పరిశోధక విద్యార్థిని సీహెచ్. సుధారాణి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సమగ్ర చొరబాటు గుర్తింపు వ్యవస్థ ఫ్రేమ్ వర్క్ కోసం అధునాతన ఆప్టిమైజేషన్ అల్గారిథమ్ లు, మెషిన్ లెర్నింగ్ టెక్నిక్ ల రూపకల్పన'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. కృత్రిమ మేధస్సును ఉపయోగించి నెట్ వర్క్ భద్రతను మెరుగుపరచడంలో గణనీయమైన సహకారాన్ని అందించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సీఎస్ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. యుగంధర్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ సుధారాణి మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, అడ్వాన్స్ డ్ ఆప్టిమైజేషన్ టెక్నిక్ లను సమగ్రపరచడం ద్వారా అనామలీ-ఆధారిత నెట్ వర్క్ ఇంట్రూషన్ డిటెక్షన్ సిస్టమ్ లను మెరుగుపరచడానికి నూతన పద్ధతులను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. 1. ఏఈ-ఎస్వీఎం-గోవా మోడల్: గతంలో తెలియని దాడులను సమర్థవంతంగా గుర్తించడానికి ఆటోఎన్ కోడర్లు, సపోర్ట్ వెక్టర్ మెషీన్లు, గ్రాస్ షాపర్ ఆప్టిమైజేషన్ అల్గారిథమ్ లను కలిపే వినూత్న హైబ్రిడ్ మోడల్. 2. బీఎఫ్వో-ఆర్ఎఫ్ ఆప్టిమైజేషన్ టెక్నిక్: డాస్, ప్రోబ్, యూ2ఆర్, ఆర్2ఎల్ వంటి బహుళ దాడి రకాలను గుర్తించడానికి శక్తివంతమైన ఫీచర్ ఎంపిక, వర్గీకరణ విధానం, మెరుగైన గుర్తింపు ఖచ్చితత్వాన్ని నిర్ధారిస్తుంది. 3. రెగ్యులరైజ్డ్ ఎల్ఎస్ టీఎం వర్గీకరణ: సమర్థవంతమైన, నమ్మదగిన చొరబాటు గుర్తింపు కోసం ఆప్టిమైజ్ చేసిన ఫీచర్ ఎంపిక, హైపర్ పారామీటర్ ట్యూనింగును ఉపయోగించే అధునాతన లోతైన అభ్యాస ఫ్రేమ్ వర్క్, ఆధునిక నెట్ వర్క్ వాతావరణాలకు బలమైన సైబర్ భద్రతా ప్రమాణాలను నిర్ధారిస్తాయని వివరించారు. గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు డాక్టర్ సుధారాణిని ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తపస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు




**కొడంగల్, ఆగస్టు 5 (నినాదం):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో బొంరాస్ పేట్ మండలంలోని పలు పాఠశాలలో ఉపాధ్యాయులు సభ్యత్వం నమోదు చేసుకున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాకారం మల్లయ్య, మండల అధ్యక్షుడు ముద్దాయిపేట వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బాకారం చంద్రశేఖర్ లు ఆయా పాఠశాల లకు వెళ్లి ఉపాధ్యాయ సమస్యలు, ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. దేశభక్తి, క్రమశిక్షణ, జాతీయ భావాలు కలిగిన సంఘం గా తమ సంఘాన్ని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షురాలు శ్రీప్రియ, సభ్యులు అదర్స్, మహేష్, ప్రశాంత్ కుమార్, లావణ్య, శ్రీలత, భాను, సుధ తదితరులు పాల్గొన్నారు.

## 11 కేవీ విద్యుత్ వైర్ తగిలి రైతు సజీవ దహనం



**గుండాల, ఆగస్టు 5 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం శంభునిగూడెం పంచాయతీ పరిధి వెన్నెలభైలులో దారుణ ఘటన చోటు చేసుకుంది. వెన్నెలబైలు గ్రామానికి చెందిన పర్సిక రాజు (30) అనే యువకుడు బైకుపై తన మొక్కజొన్న చేను వద్దకు వెడుతుండగా, హైటెన్షన్ 11 కేవీ విద్యుత్ లైన్ తీగలు తగిలి అతను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం విద్యుదాఘాతంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి దగ్ధమై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సంఘటన స్థలాన్ని చేరుకున్న బంధువులు, గ్రామ ప్రజలు ఏమి చేయలేని నిత్సహాయ పరిస్థితిలో ఉండిపోయారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొమరారం ఎస్సై నాగుల్ మీరా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## కొలను హనుమంత రెడ్డిని కలిసిన క్రాంతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 5 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని క్రాంతి నగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు చేసుకున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను కొలను హన్మంతా రెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ సంఘాలతోనే కాలనీల అభివృద్ధి సాధ్యమవుతుందని, కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాలనీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు గంజి కోటేశ్వర్ రావు, రాఘవేంద్ర రెడ్డి, రాజాసుర, కృష్ణ చైతన్య, శ్రీధర్, వంశీ, హరిబాబు, బుగ్గారెడ్డి, నరసింహ, కమిటీ కోఆర్డినేటర్ శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాటా సుధా శ్రీనివాస్ గౌడ్



**జిన్నారం ఆగస్టు 5 (నినాదం):** ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పటాన్‌చెరు నియోజకవర్గంలోని పాత రామచంద్రాపురం ప్రాంతానికి చెందిన సురేష్ నివసిస్తున్న ఇల్లు పూర్తిగా కూలిపోయింది. ఈ దుర్ఘటనలో ఆయన తల్లి మరియు కూతురు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ బాధితుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసహాయం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఇలాంటి కష్టకాలాల్లో బాధిత కుటుంబానికి అండగా ఉండడం మన బాధ్యత అన్నారు. అదేవిదంగా ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందేలా చూస్తామని, సంబంధిత అధికారులను కూడా అప్రమత్తం చేస్తామని కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు.

## ఢిల్లీలో జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలితో జ్యోతి భీమ్ భరత్ భేటీ



**చేవెళ్ల, ఆగస్టు 05( నినాదం):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ లో చేపట్టబోయే ధర్నాకి కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు మంగళవారం తెలంగాణ మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ఆర్డినెన్స్ పాస్ చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలంబని, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావుతో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిసి భేటీ అయ్యారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 6 ఆగస్టు 2025



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**



**మల్లాపూర్, ఆగస్టు 05 (నినాదం):** మల్లాపూర్ మండల పి. హెచ్.సి ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను, స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. రోగులకు కావలసిన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యులకు ఆదేశించారు. ఆసుపత్రిలో ఎంత మంది ఇన్ – ఔట్ పేషెంట్ వస్తున్నారో ఆరా తీశారు. ఔట్ పేషెంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని, రోగి లక్షణాలు రికార్డు చేయాలని తెలిపారు. ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని అన్నారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ పై కేంద్రం చిత్తశుద్ధితో ప్రవర్తించాలి

**బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

**హుజూర్ నగర్ ఆగస్టు 05 ( నినాదం) :** గరిడేపల్లి మండల కేంద్రంలోని గానుగ బండ గ్రామంలో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి ముఖ్య నాయకులు, విలేకరుల సమావేశంలో ధనుంజయ నాయుడు మాట్లాడుతూ ఇటీవల కాలంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కులగణ ను చేపట్టి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి అట్టి బిల్లును శాసనసభలో ఆమోదింపజేసి కేంద్రానికి పంపితే గత నాలుగు నెలల కాలంగా ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వం పెండింగ్ లో పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీలు ఉద్యమిస్తుంటే ఉద్యమాన్ని తప్పు దోవ పట్టించేందుకు ఒకపక్క బిజెపి ధర్నాలు చేయడం మరో పక్క బిఆర్ఎస్ అనుబంధ సంఘం తెలంగాణ జాగృతి వాళ్ళు నిరాహార దీక్ష చేయడం చూస్తుంటే సురభి నాటకాలు గుర్తుకొస్తున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. జనాభా దాబాషా ప్రకారం ఏ కులం జనాభా ఎంత ఉంటే శాస్త్రీయంగా ఆయా కులాలకు అదే దామాషా పద్ధతిలో విద్య ఉద్యోగం ఉపాధి రంగాల్లోనూ మరియు రాజకీయ రంగాలలో రిజర్వేషన్ కల్పిస్తే అందరికీ స్వాతంత్ర ఫలాలు అందుతాయని అందరూ ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం ఉంటుందని తద్వారా దేశం పురోగతి సాధిస్తుందని ఆయన అన్నారు జనాభాలో 50% పైగా ఉన్న బీసీలు అభివృద్ధి చెందకపోతే



దేశం ఎలా అభివృద్ధి చెందుతుందని, స్వాతంత్ర వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్న నేటికీ బీసీలు ఓట్లు వేసే యంత్రాలు గానే ఉన్నారని ఇకనైనా ఇప్పుడైనా బీసీలు కళ్ళు తెరిచి తమ న్యాయమైన హక్కులకై ఉద్యమించాలని, దేశవ్యాప్తంగా కులగణన జరిపి, చట్టసభల్లో అనగా పార్లమెంటు అసెంబ్లీలో 50% సీట్లు బీసీలకు రిజర్వ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ల జానయ్య సిపిఐ జిల్లా సభ్య సభ్యులు యల్లావుల రమేష్ మెండే లింగరాజు జక్కుల రమణ పాల్గొన్నారు.

## భూ వివాదం నేపథ్యంలో వృద్ధుడి దారుణ హత్య

**ఇద్దరు నిందితుల అరెస్ట్**
**మెట్‌పల్లి సీఐ అనిల్ కుమార్**



**మల్లాపూర్, ఆగస్టు 05 (నినాదం):** మల్లాపూర్ మండలం, వేంపల్లి గ్రామంలో భూ వివాదం కారణంగా జరిగిన దారుణ హత్య కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్టు మెట్ పల్లి సి.ఐ. అనిల్ కుమార్ తెలియజేసారు. ఈ సందర్భంగా సి ఐ అనిల్ కుమార్ విలేకర్ల సమావేశం లో వివరాలు వెల్లడించారు శనివారం వేంపల్లి గ్రామానికి చెందిన సకినపెల్లి కాశీం ను రాత్రి సమయంలో హత్య చేసిన విషయం తెలిసిందేనని. మల్లాపూర్‌కు చెందిన నానం చిన్న హన్మండ్లు (58), అతని కుమారుడు నానం రాకేశ్ (34) ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. సుమారు 15 సంవత్సరాల క్రితం హన్మండ్లు కొనుగోలు చేసిన భూమి పక్కన ఉన్న పాత వ్యవసాయ బావిని పూడ్చి ఆక్రమించుకోవడానికి నిందితులు ప్రయత్నించారు. ఈ వివాదంపై గతం లో పెద్దల సమక్షంలో పంచాయితీ జరిగినా పరిష్కారం కుదరలేదనీ. సమస్య పరిష్కారం కాకపోవడంతో నానం హన్మండ్లు, రాకేశ్ కలిసి సకినపల్లి కాశీంను హత్య చేయాలని నిర్ణయించుకున్నారని అన్నారు. హన్మండ్లు, రాకేశ్ ఒక పథకం ప్రకారం ఆగస్టు 2, 2025న రాత్రి 7:30 గంటల సమయంలో కాశీం ను అడ్డగించి దాడి చేశారని తీవ్ర రక్తస్రావంతో కాశీం అక్కడికక్కడే మరణించాడని తెలిపారు. హత్య తర్వాత నిందితులు అక్కడి నుంచి మోటార్ సైకిల్ పై పారిపోయారాని అన్నారు. దర్యాప్తులో భాగంగా ఆగస్టు 4, 2025న గోదూర్ ఎక్స్ రోడ్డు సమీపంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు నేరం అంగీకరించారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.

## ముల్కనూర్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలి**
**విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలి**
**ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్**



**భీమదేవరపల్లి ఆగస్టు 5 (నినాదం న్యూస్) :** అఖిలభారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ భీమదేవరపల్లి మండల సమితి ఆధ్వర్యంలో ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా మాటలు కోటలు దాటాయి కానీ ఆచరణలో ఒక అడుగు కూడా పడలేదని విద్యార్థుల గోడు వినకపోవడం సిగ్గుచేటువని విద్యార్థులకు ఓట్లు లేవనే విద్యారంగాన్ని విస్మరిస్తున్నాడని ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు ఇప్పటికైనా విడుదల చేయక ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలలో విద్యార్థుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. దాంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ఉచిత బస్సు పాసును అందివ్వాలని, పెండింగ్లో ఉన్న బెస్ట్ అవలేబుల్ స్కూల్ బిల్లులు విడుదల చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్ లో కొన్ని నెలలుగా బిల్లులు రాక హాస్టల్ మెయింటెనెన్స్ కు తీవ్రమైన ఇబ్బందులు హాస్టల్ వార్డెన్లు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా దృష్టి సారించి రేవంత్ రెడ్డి విద్య రంగా సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండలం కార్యదర్శి కొండ చరణ్ అధ్యక్షులు నరికే పవన్ కుమార్ మండల సమితి సభ్యులు చిర్ర సాయి చంద్, పెండ్యాల బన్నీ, లోకిని బన్నీ, గండికోట సురేష్, శ్రీపతి రామ్ చరణ్, తాళ్ల సిద్దార్థ, మడుగుల జోసెఫ్, చిదురాల సాయి గణేష్, సిద్ధార్థ, పెండ్యాల సుమంత్, అభిలాష్, వర్షిత్, విగ్నేష్, విశ్వతేజ, సాయి చిన్న, రామ్ చరణ్, కపిల్, ప్రసాద్, టేకుమట్ల అభి, గణేష్, విష్ణువర్ధన్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు

## ఆశాల సమస్యలు పరిష్కరించండి

**924 జీవో రద్దు చేయాలి,ఉద్యోగ భద్రత కల్పించాలి**
**కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి**

**హుజూర్ నగర్,ఆగస్టు05 ( నినాదం) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశలకు వేతనాలు పెంచుతామని ఉద్యోగానికి భద్రత కల్పిస్తామని ఆశాల సమస్యలన్నీటిని పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్కే యాకుబ్ డిమాండ్ చేశారు మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆశా వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఉమా అధ్యక్షతన



జరిగినది. ఈ సమావేశానికి యాకూబ్ హాజరై మాట్లాడుతూ 924 జీవో ని రద్దు చేయాలని ప్రభుత్వం ఎన్నికల్లో వచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం 26,000 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ అధికారంలోకి వచ్చి 17 నెలలు దాటిన కార్మిక సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం కానీకంజిలో ఉందని అన్నారు వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు ఇచ్చి కార్మికులకి అవసరం వచ్చిన సందర్భాన్ని బట్టి సెలవులు ఇవ్వాలని నెలకు 5 రోజులైనా సెలవులు ఉంటే కార్మికులు ఫ్రీగా డ్యూటీ చేయడానికి వెలుసుబాటు కలుగుతుంది అని అన్నారు కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కూడా కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో అరుణ,భవాని,నాగమణి,నిర్మల,సుహాసిని, సైదమ్మ,వీరమ్మ,జానమ్మ,స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజా పాలన సాగుతుంది

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ ఆగస్టు 5 ( నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన సాగిస్తుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు మంగళవారం పట్టణంలోనే వివిధ వార్డుల్లో పర్యటన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది సామాన్యుడి అందుబాటులో ఉండే ప్రభుత్వాన్ని ఆయన అన్నారు ప్రజా ప్రభుత్వం గడిచిన 18 నెలల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంగా 18 నెలలు, 18 పథకాలు, 18 రోజులు అనే కార్యక్రమంతో మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని 35 వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు . ఈ కార్యక్రమం 35వ వార్డ్ మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో 35 వ వార్డ్ ముఖ్య కాంగ్రెస్ నాయకులు ,వార్డ్ మహిళలు,వార్డ్ యువత ,పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బ్రదర్స్ పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఈ కార్యక్రమం లో దైద కాశయ్య, గూడపూరి



శ్రీనివాస్, చిన్న పంగ్ శ్రవణ్ కుమార్, ఊర రామకృష్ణ, శివమణి, రాజా, శివ, అరవింద్, రఘు, పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి ఎల్లమ్మబండలో హత్య

**హొటల్లో చాయ్ తాగుతున్న వ్యక్తిపై ఆటోలో వచ్చినవారు విచక్షణారహితంగా నరికి చంపారు**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 5 (నినాదం) :** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఎల్లమ్మబండ గుడ్ విల్ హొటల్లో చాయ్ తాగుతున్న వ్యక్తిని ఆటోలో వచ్చిన దుండగులు విచక్షణ రహితంగా నరికి చంపేశారు. చనిపోయిన వ్యక్తిని ముషీరాబాద్ కు చెందిన మహబూబ్ (35)గా గుర్తించారు. హత్యకు గురైన మహబూబ్ కూడా కరుడు గట్టిన నేరస్తుడు. అతనిపై వివిధ పోలీస్ స్టేషన్లో 13 కేసులకు నమోదు అయ్యాయి. పాత కక్షల కారణంగా హత్య చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు . సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. హత్య సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని హత్యకేసు కు సంబంధించి వివరాలను బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ మీడియాకు వెల్లడించారు. నలుగురు వ్యక్తులు ఆటోలో వచ్చి హొటల్లో ఉన్న ముషీరాబాద్ కు చెందిన రౌడీషీటర్ ఎం. డి మహబూబ్ (35)ను ముగ్గురు కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసి హత్య చేశారని తమకు సమాచారం అందిందని అన్నారు. వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాపు ప్రారంభించాలని తెలిపారు. ఎండి మహబూబ్ గతం లో రౌడీ షీటర్ అని అతని వివిధ పోలీస్ స్టేషన్ లో 13 కేసులు ఉన్నాయని అందులో ఎక్కువగా దొంగతనం కేసులతోపాటు పఠాన్ చెరువు లో హత్య కేసులో సైతం నిందితుడిగా ఉన్నట్లు డీసీపీ తెలిపారు. నిందితుల కోసం ప్రత్యేకంగా గాలిస్తున్నామని డిసిపి వివరించారు.

## కాంగ్రెస్ వైఫల్యంతో బీఆర్ఎస్‌లో చేరికలు

**రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలతో**
**తెలంగాణ ప్రజలు మోసపోయారు**

**మహేశ్వరం, ఆగస్టు 5 (నినాదం న్యూస్) :** కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ తెలంగాణలో అధికారం చేజించుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు, దొంగ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు. మంగళవారం, కడ్తాల్ మండల కేంద్రంలో దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పలు పార్టీలకు చెందిన పలువురు సీనియర్ నాయకులకు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారి పేర్లు గుర్క శ్రీకాంత్ యాదవ్ బాలకృష్ణ మధు మహేష్ గణేష్ లింగం సురేష్ రమేష్ మహేష్ రేవల్లి మల్లేష్ రేవల్లి మధు శ్రీరాములు వంశీ శ్రీకాంత్ ధనంజయ్ ఆంజనేయులు నాగరాజు మహేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం దక్కించుకోవడానికి ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ తో పబ్బం గడుపుతుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల



ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన పథకాలు దేశానికి ఆదర్శమైతే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆ పథకాలను తుంగలో తొక్కేసిందని మండిపడ్డారు. కెసిఆర్ తెలంగాణను అభివృద్ధి చేసిన తీరుపట్ల ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరడం చూస్తుంటే రానున్న స్థానిక ఎన్నికల్లో విజయం సాధించినట్లే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి కృష్ణయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ ప్రవీణ్ కుమార్ నాయకులు సుదర్శన్ రెడ్డి శ్రీశైలం యాదవ్ శివ యాదవ్ నరసింహ జైపాల్ రెడ్డి రమేష్ రాములు వెంకటేష్ శ్రీకాంత్ చరణ్ బిక్షపతి మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న సన్నిధిలో రూ3 లక్షల 60 వేలతో వాటర్ ప్లాంట్ నిర్మాణం

**భక్తిని చాటుకున్న దంపతులు**

**మల్యాల, ఆగస్టు 5( నినాదం):** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లో ని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానానికి భక్తుల సౌకర్యార్థం ఆర్మూర్ శ్రీరామ్ కాలనీ కి చెందిన జమ్మల గిరి విరాతమ్మ- గంగారం అనే దంపతులు రూ :3 లక్షల 60 వేల వ్యాయంతో దేవస్థానం పరిధిలో గల బేతల స్వామి ఆలయం వద్ద ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేసి ఆలయ అధికారులకు అప్పగించారు. అంతేకాకుండా అన్నదాన సత్రానికి ప్రతిరోజు 100 మంది భక్తులకు సరిపడు సరుకులు ఇచ్చేందుకు కరీంనగర్ లోని (ఎస్.ఆర్.కె )యజమాని బండారు మారుతి హామీ ఇచ్చారని ఆలయ అధికారులు తెలిపారు.

## బాలికల సంక్షేమ హాస్టల్ ప్రారంభించాలని చేవెళ్ల తహసిల్దార్‌కి వినతి

**చేవెళ్ల,ఆగస్టు 05 (నినాదం):** బాలికల సంక్షేమ వసతిగృహం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కురువ మైపాల్ అన్నారు. మంగళవారం చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్య కు కళాశాలలో చదువుతున్న బాలికలకు వసతిగృహం కల్పించాలని కోరుతూ.. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ... చేవెళ్లలో చదువుతున్న బాలికలు రోజు మైళ్ళ దూరం ప్రయాణిస్తూ విద్యను కొనసాగిస్తున్నారని, సంక్షేమ హాస్టల్ లేకపోవడంవల్ల భద్రత సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన చెందారు. గతంలో అద్దె భవనంలో హాస్టల్ నడిచిన.. ఈ సంవత్సరం పూర్తిగా నిలిచిపోయిందన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించి హాస్టల్ నిర్మించాలని డిమాండ్ చేశారు.



లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు జైపాల్, మల్లేష్, హరికృష్ణ, ఆకాష్, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ సభను విజయవంతం చేయండి



**ఎమ్మార్పీఎస్ నాయకుడు మాట్ల వెంకటస్వామి**

**భీమదేవరపల్లి ఆగస్టు 5 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా భీమదేరుపల్లి మండలం లోని ముస్తఫాపూర్ మల్లారం ముత్తారం గట్ల నర్సింగాపూర్ కొత్తకొండ గట్ల నర్సింగాపూర్ మంగళ పల్లె బొల్లంపల్లి గ్రామాల్లో వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు చేనేత గీత కార్మికులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ 6000 కు పెంచాలని, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత , గీత , బీడీ కార్మికుల పెన్షన్ రూ 4000 కు పెంచాలని , అలాగే పూర్తి స్థాయి కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోయే వికలాంగుల చేయూత పెన్షన్దారుల మహా గర్జన ఛలో హైదరాబాద్ విజయవంతం చేయడానికై ఈనెల 7న ఉదయం 10గంటలకు హనంకొండ జిల్లా ఎర్రగట్టు గుట్ట దగ్గర ఏం టి ఆర్ గార్డెన్ లో జరుగు సన్నాహక సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయడం కోసం మంగళ వారం రోజు వికలాంగుల చేయూత పెన్షన్దారులతో సమావేశం కడారి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీ సీనియర్ నాయకులు కడారి శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ మండల మాదుగుల ప్రభుదాస్ విహెచ్పిఎస్ నాయకులు కొంద్ర సత్తయ్య గంగారపు కవిత రెంటాల జయ కుమారస్వామి కన్నవీణ ప్రతాప్ సంఘ శ్రీకాంత్ మంద వీరస్వామి దొడ్డి ఓదెలు ఘనమైన కొమురయ్య దొడ్డి ఐలయ్య సారయ్య కడారి స్వామి ములుగురు ఓదెలు చిట్యాల బాబు రంగు సంపత్ సంఘ వీరయ్య జక్కుల కొమురయ్య పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**దమ్మపేట, ఆగస్టు 5(నినాదం):** మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొలిక పోగు తిరుపతమ్మ కుటుంబ సభ్యులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళ వారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యు లను పరామర్శించి ఆర్థిక సాయం అందజే శారు. ఎటువంటి ఆపద వచ్చిన కాం గ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యుల కు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమం లో దొడ్డా భాస్కరరావు, బాల శ్రీధర్, దొడ్డా నరేష్, బొంతు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

